ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



వెంకటగిరి: పట్టణంలోని కర్ణ కమ్మ వీధిలోని హరిహర దేవస్థానంలో తిరుప్పావడ సేవలో భాగంగా శనివారం ఆలయంలోని వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. పులిహోర, లడ్డు, వడ పదార్థాలతో ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ప్రతిమను తయారు చేశారు. భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

సర్వే నంబర్ నమోదు చేసుకోవాలి

కోట: ఆక్వా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ పథకాల కోసం ప్రతి రైతు తమ రొయ్యలగుంటల ల్యాండ్ సర్వే నంబర్‌ను ఏపీఎస్ఏడీఏలో నమోదు చేసుకోవాలని ఎఫ్‌డీఓ రెడ్యానాయక్ సూచించారు. శనివారం మండలంలోని సిద్దవరం, కర్లపూడి గ్రామాల్లో ఆక్వా రైతులతో సమావేశం నిర్వహించారు. సిద్దవరం సర్పంచ్ సుజాత, వీఎఫ్ఏలు శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

పారదర్శకంగా సామాజిక తనిఖీలు

సైదాపురం: మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు క్వాలిటీ కంట్రోల్ జేఈలు శ్రీనివాసులు, రమణ పేర్కొన్నారు. సైదాపురం, దాడిశెట్టిపల్లిలో శనివారం ఉపాధి పనులను పరిశీలించారు. పనులకు సంబంధించి కొలతలను కూడా తీశారు. వారి వెంట ఈసీ దామోదర్‌రాజు ఉన్నారు.

ఆరోగ్యవంతులుగా ఎదిగేలా చూడాలి

కోట: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదిగేలా చూడాలని ఐసీడీఎస్ పీడీ జయలక్ష్మి ఆదేశించారు. శనివారం ఐసీడీఎస్ కోట ప్రాజెక్ట్ కార్యాలయంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్‌వాడీ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. సీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్లు కవిత, శేషమ్మ, బుజ్జి, పద్మ, క్రిష్ణమ్మ పాల్గొన్నారు.

ఆక్రమణల అడ్డగింత

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ముస్లిం వీధిలో ఉన్న హజరత్ మౌలాలి దర్గా పక్కనే ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించేలా పనులు చేస్తుండడంతో ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ అధికారిణి బి.నాగవల్లి శనివారం సచివాలయ అధికారులతో వెళ్లి అడ్డుకున్నారు. కౌన్సిలర్ పాపాడి చంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు ఆక్రమణలను అడ్డుకున్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

దొరవారిసత్రం: బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన వేణుంబాకం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వెదురుపట్టు గ్రామానికి చెందిన రాజేష్ నాయుడుపేటకు బైక్‌లో వెళుతున్నాడు. అదే సమయంలో చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళుతున్న లారీ బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజేష్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని నాయుడుపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

కుళ్లు, కుతంత్రాలు చేతకాదు

– ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, చిత్రంలో బాలినేని, ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి

గూడూరురూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడులాగా కుళ్లు, కుతంత్ర రాజకీయాలు చేయడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి చేతకాదని, నేరుగా రాజకీయాలు చేయడం మాత్రమే తెలుసని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ సమావేశం శనివారం స్థానిక పీవీఆర్ కల్యాణ మండపంలో జరిగింది. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల అనంతరం తనకు టీడీపీ అధినేత ద్వారా ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న నమ్మకంతో పార్టీలోనే కొనసాగుతున్నానని తెలిపారు. చంద్రబాబు చేస్తున్న జిమ్మిక్కులకు సరైన మొనగాడు జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. దమ్మున్న వాడిగా 175 స్థానాల్లో పోటీ చేస్తున్నారని, చంద్రబాబు ఏ ఎన్నికల్లో చూసినా మరొకరి సహకారం లేనిదే పోటీకీ దిగలేని పరిస్థితి నెలకొందన్నారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మీడియా ప్రతినిధి రవిచంద్రారెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్, పార్టీ కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, అన్నంరెడ్డి పరంధామిరెడ్డి, సంపత్‌కుమార్‌రెడ్డి, నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు బాలచంద్రారెడ్డి, నేతలు కొడవలూరు దామోదర్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, పార్టీ అధికార ప్రతినిధి నాశిన నాగులు, నాయకులు మొబీన్‌బాషా, వంకా రమణయ్య, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, శేషురెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం జగనన్నకే సాధ్యం

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



రాచపాళెంలో మహిళకు సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

ఓజిలి: రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఓజిలి గ్రామంలోని ఎస్టీ, బీసీ కాలనీలు, రాచపాళెం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకు సాగారు. అహర్నిశలు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎంను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మరని రానున్న ఎన్నికల్లో మరోసారి బుద్ధిచెప్తారని చెప్పారు. సర్పంచ్‌లు గోవిందయ్య, శారద, నేతలు సుబ్బారావుయాదవ్, దామోదర్‌రాజు, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ బాషా, యూత్ అధ్యక్షుడు పృథ్వీకుమార్‌యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జానీబాషా, అనీల్ కుమార్ యాదవ్, మనోహర్‌రాజు, పి.మధుసూదన్‌రెడ్డి, నాయుడుపేట సీఐ సోమయ్య పాల్గొన్నారు.

జనరంజక పాలన..

పేదల కష్టాలను తీర్చేందుకు అనేక పథకాలను అమలుచేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 166 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాజరస్, ఎంపీడీఓ రజనీకాంత్, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, నేతలు ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, వేణురెడ్డి, ఈఓపీఆర్డీ సిరాజ్ బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, కార్యదర్శి సంధ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గురవయ్య

గూడూరురూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని ఎంపీపీ బూదూరు గురవయ్య ఆదేశించారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులపై ఎంపీపీ సమీక్షించారు. తహసీల్దార్ బాల లీలారాణి, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులురెడ్డి, ఇంద్రాణి, కోఆప్షన్ సభ్యుడు షేక్ మన్సూర్ అహ్మద్, ఈఓపీఆర్డీ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సైనికుల్లా పనిచేద్దాం

–నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



రామ్‌కుమార్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వెంకటగిరి: రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసుకునేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో త్వరలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, నేతలు చెలికం శంకర్‌రెడ్డి, నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, దశరథరామిరెడ్డి, నాగయ్య, అరుణాచలం నాయకులు, రమేష్‌రెడ్డి, టి పరంధామయ్య, కృష్ణయ్య, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ధనలక్ష్మి

నాయుడుపేట: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని నాయుడుపేట ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్ దీపాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, బల్క్‌మిల్క్ కేంద్రం, రైతు భరోసా కేంద్రాలు వంటివి ఏర్పాటు చేసిందన్నారు. ఉపాధి హామీ పథకంతో పలు అభివృద్ధి పనులు, శాశ్వత భవనాలు నిర్మించామన్నారు. నాడు–నేడు పనులతో పాఠశాలల రూపురేఖలు సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. లక్షల మంది విద్యార్థులు ఇంగ్లిష్ చదువులకు నాంది పలుకుతున్నారని వివరించారు. ఎంపీడీఓ శివప్రసాద్, తహసీల్దార్ రాజేంద్ర, మండల ఉపాధ్యక్షుడు నెలవల మమత, ఎంపీటీసీలు క్రిష్ణవేణి, హరిరెడ్డి పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌కు కృతజ్ఞతలు



గూడూరురూరల్: చిత్తూరు జిల్లా పుత్తూరులో ఖుద్దూసీ మసీదు కూల్చివేతకు రైల్వేశాఖ ఆదేశాలివ్వడంతో మసీదు సమస్యను పరిష్కరించిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్‌బాషాకు గూడూరు వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గూడూరులోని నూర్ మసీదు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ నాయకులు మాట్లాడారు. సమావేశంలో మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్, కాలేషా, షబ్బీర్, బాబు, యస్దాని పాల్గొన్నారు.